


Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్




సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 184 | మంగళవారం 23 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## ముగిసిన రాష్ట్రపతి
# ఐదు రోజుల శీతాకాల విడిది

- ఢిల్లీ పయనమైన రాష్ట్రపతి ముర్ము
- హకీంపేట ఎయిర్‌పోర్టులో వీడ్కోలు పలికిన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి
- పర్యటనలో భాగంగా పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్రపతి

హైదరాబాద్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 22

హైదరాబాదులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది సోమవారంతో ముగిసింది. ఈ సాయంత్రం హైదరాబాద్ పర్యటనను ముగించుకుని ఆమె ఢిల్లీకి తిరుగుపయనమయ్యారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు.

- మిగతా 2లో..

## సోనియా, రాహుల్ గాంధీలకు
# ఢిల్లీ హైకోర్టు నోటీసులు

- నేషనల్ హెరాల్డ్ కేసులో హైకోర్టు నోటీసులు
- ఈడీ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరణ
- ట్రయల్ కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన ఈడీ

2లో



## కర్ణాటకలో సీఎం మార్పును
# డిసైడ్ చేసేది ఆయనే

- కర్ణాటక నాయకత్వ మార్పుపై రాహుల్ గాంధీదే తుది నిర్ణయమని చెప్పిన సిద్ధరామయ్య
- అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని స్పష్టీకరణ
- సీఎం మార్పుపై పదేపదే ప్రశ్నిస్తున్న మీడియాపై అసహనం వ్యక్తం చేసిన సీఎం
- డీకే శివకుమార్‌తో రాజన్న భేటీని సమర్థించిన ముఖ్యమంత్రి



బెంగళూరు – సూర్య వాస్తవం, డిసెంబర్ 22

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరదించేలా సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర సీఎం మార్పు రగడపై అగ్రనేత నేత రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకుంటారని

- మిగతా 2లో..

## ఆదాయం కాదు...
# ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలి

- బెల్టు షాపుల కట్టడికి హర్యానా మోడల్‌పై అధ్యయనం
- ఆబ్కారీ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పునఃపరిశీలన
- ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని ఆదేశం

అమరావతి – సూర్య వాస్తవం, డిసెంబర్ 22

రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడకుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానాలు ఉండకూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా... లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు... తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలని సూచించారు. బార్



ఏఆర్ఈటీ (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ టాక్స్) మినహాయింపు

- మిగతా 2లో..



## ట్యాక్స్ కోసం జనాభాను పెంచడానికి వీల్లేదు
### - తేల్చి చెప్పిన హైకోర్టు

అమరావతి – సూర్య వాస్తవం, డిసెంబర్ 22

అధికారిక జనాభా లెక్కలకు ప్రభుత్వాలు వేర్వేరు నిర్వచనాలు చెప్పడానికి వీల్లేదని హైకోర్టు పేర్కొంది. చట్టంలో నిర్దేశించిన జనాభా నిర్వచనాన్ని

- మిగతా 2లో..

## అమరావతిని క్వాంటం టెక్నాలజీ
# హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

- నేడు సీఎం చంద్రబాబు 'క్వాంటం టాక్'...
- 50 వేల మంది టెక్ విద్యార్థులను ఉద్దేశించి కీలక ప్రసంగం
- టెక్ విద్యార్థులతో మాట్లాడనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- క్వాంటం ప్రోగ్రామ్‌కు 50 వేల మందికి పైగా రిజిస్ట్రేషన్లు
- నమోదు చేసుకున్నవారిలో 51 శాతం మంది అమ్మాయిలే!
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐబీఎం, టీసీఎస్‌లో ఇంటర్న్‌షిప్

అమరావతి– సూర్య వాస్తవం, డిసెంబర్ 22

క్వాంటం టెక్నాలజీ రంగంలో ఆంధ్ర ప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా 'క్వాంటం టాక్' పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు (డిసెంబరు 23) ఉదయం 9:30 గంటలకు టెక్ విద్యార్థులను ఉద్దేశించి డిజిటల్ మాధ్యమం ద్వారా ప్రసంగించనున్నారు. క్వాంటం ఐటీ కంపెనీలైన క్యూబిట్, వైసర్‌లతో కలిసి






## భవిష్యత్తులో సర్దుబాట్లు, ఇబ్బందులు తప్పవు

- త్వరలో మరికొందరికి నామినేటెడ్ పోస్టులు
- జనసేన అధినేత పవన్‌కల్యాణ్

అమరావతి– సూర్య వాస్తవం,డిసెంబర్ 22

భవిష్యత్తులో కూటమిలో కొన్ని సర్దుబాట్లు, ఇబ్బందులు తప్పవని, ఈ నేపథ్యంలో నేతలందరూ అందుకు ముందుగానే సంసిద్ధం కావాలని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ తెలిపారు. మీ నాయకత్వాన్ని ఎంత పదునుగా మార్చుకుంటారనేది మీ చేతుల్లోనే ఉందన్నారు. మంగళగిరి సికె కన్వెన్షన్‌లో సోమవారం జనసేన 'పదవి %-% బాధ్యత' అనే పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పోస్టులు పొందిన నేతలకు పవన్ మార్గ నిర్దేశం చేశారు. కూటమిలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్రం మొత్తమ్మీద 3,459 నామినేటెడ్ పదవులొచ్చాయని,

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# 8 నుంచి 'ఆవకాయ్ అమరావతి'

- 3 రోజుల పాటు నిర్వహణ
- మంత్రి కందుల దుర్గేష్

అమరావతి– సూర్య వాస్తవం, డిసెంబర్ 22

తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటిచెప్పేలా 'ఆవకాయ్ అమరావతి' పేరుతో జనవరి 8, 9, 10వ తేదీల్లో

- మిగతా 2లో..



# ముగిసిన రాష్ట్రపతి ఐదు రోజుల శీతాకాల విడిది

(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి. శివధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నత స్థాయి సివిల్, రక్షణ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రయాణం సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి హకీంపేట ఎయిర్‌బేస్ వరకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి, పలుచోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. శీతాకాల విడిది కోసం డిసెంబర్ 17న హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి, బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డిసెంబర్ 19న రామోజీ ఫిల్మ్ సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ప్రారంభించారు. 20న బ్రహ్మకుమారీల శాంతి సరోవర్ 21వ వార్షికోత్సవ సభలో ప్రసంగించారు. 21న రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోమ్' విందును ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా రాష్ట్రపతి శీతాకాల విడిది కోసం హైదరాబాద్ రావడం ఆనవాయతీ. ఈ సమయంలో రాష్ట్రపతి నిలయం నుంచే అధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తారు. 1860లో నిర్మించిన ఈ భవనం, 1948లో హైదరాబాద్ భారత్‌లో విలీనమైన తర్వాత రాష్ట్రపతి విడిది కేంద్రంగా మారింది.

# ట్యాక్స్ కోసం జనాభాను పెంచడానికి వీల్లేదు

(మొదటిపేజీ తరువాయి)

మార్పులు చేర్పులు చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. అధికారిక జనాభా లెక్కల ఆధారంగానే బార్లకు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను వసూలు చేయాలంది. శాస్త్రీయ ప్రామాణికతను పాటించి తీరాలని తేల్చి చెప్పింది. 2011 తర్వాత జనాభా గణన జరగలేదని చెప్పి ఆ సంఖ్యను ఎట్టిపరిస్థితుల్లోనూ పెంచడానికి వీల్లేదంది. చట్ట ప్రకారం అందుబాటులో ఉన్న 2011 జనగణననే ప్రామాణికంగా తీసుకునే రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ఖరారు చేయాలంది. 50 వేల కన్నా తక్కువ జనాభా ఉన్న మున్సిపాలిటీలో రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూ.35 లక్షలను వసూలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు తీర్పు వెలువరించారు. మైదుకూరు మున్సిపాల్టీ జనాభా 50 వేలు కంటే తక్కువగా ఉన్నందున సదరు ట్యాక్స్‌ను రూ.55 లక్షల నుంచి రూ.35 లక్షలకు సవరించాలంటూ లక్ష్మీ వెంకటేశ్వర రెస్టారెంట్ అండ్ బార్ యజమాని సిజి వెంకట సుబ్బయ్య చేసిన అభ్యర్థనకు కడప జిల్లా ఎక్సైజ్ అధికారి జారీ చేసిన ప్రొసీడింగ్స్ చెల్లవని తేల్చింది. వాటిని రద్దు చేసింది. ఎక్సైజ్ ట్యాక్స్‌ను రూ.35 లక్షలకు సవరించాలని పిటిషనరు సుబ్బయ్య వినతిని మరోసారి పున్ణపరిశీలన చేసి 6 వారాల్లో చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. మైదుకూరు మున్సిపాల్టీ జనాభా 2011 లెక్కల ప్రకారం 45,790 మంది. జనాభా 50 వేలకు పైబడి ఉందంటూ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూ.55 లక్షలుగా ఎక్సైజ్‌శాఖ అధికారులు ఖరారు చేయడాన్ని సుబ్బయ్య హైకోర్టులో సవాల్ చేసిన కేసులో తీర్పు వెలువడింది. మున్సిపల్ కమిషనరు జనాభా పెరుగుదలను 1.9 శాతంగా లెక్కించి మొత్తం జనాభాను 56,310గా నిర్ధారించడాన్ని తప్పుపట్టింది. ఈ లెక్కలకు ఏ విధమైన శాస్త్రీయ ప్రామాణికత లేదని తేల్చింది. అధికారిక జనాభా లెక్కలకు కొత్త నిర్వచనం ఎలా చెబుతారని ప్రశ్నించింది. తమ ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకుని పిటిషనరు వినతిని 6 వారాల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించింది.

# సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

**- నేషనల్ హెరాల్డ్ కేసులో హైకోర్టు నోటీసులు**

**- ఈడీ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరణ**

**- ట్రయల్ కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన ఈడీ**

**అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలతో ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరించింది. ఈ తీర్పును ఈడీ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. దీంతో రాహుల్, సోనియా గాంధీతో పాటు ఈ కేసులోని ఇతరులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపే ఏజేఎల్‌కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించింది. అందుకు బదులుగా ఏజేఎల్ కంపెనీ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకుంది. అయితే ఈ వ్యవహారంలో సోనియా, రాహుల్, ఇతర కాంగ్రెస్ నేతలు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండేజ్, సుమన్ దూబే తదితరులు మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఏజేఎల్ కంపెనీ ఆస్తులను స్వాధీనం చేసుకున్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన వాటాదారులుగా ఉన్నారు. ఈ సంస్థ కేవలం రూ.50 లక్షలు చెల్లించి ఏజేఎల్‌కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువైన ఆస్తులు పొందారని ఈడీ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది.

# కర్ణాటకలో సీఎం మార్పును డిసైడ్ చేసేది ఆయనే

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికే తామంతా కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం తన సొంతూరు మైసూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం మార్పుపై మీడియా పదేపదే చర్చించడంపై సిద్ధరామయ్య అసహనం వ్యక్తం చేశారు. "ఈ విషయంపై ఇన్ని ప్రశ్నలు ఎందుకు? నేను ఇప్పటికే శాసనసభలో దీని గురించి మాట్లాడాను. మళ్ళీ చర్చ అనవసరం" అని అన్నారు. తాను పూర్తికాలం సీఎంగా కొనసాగుతానని ఇటీవల అసెంబ్లీ వేదికగా ప్రకటించిన సిద్ధరామయ్య, తాజా వ్యాఖ్యలతో బంతిని అధిష్ఠానం కోర్టులోకి నెట్టారు. గతవారం మంత్రి కేఎన్ రాజన్న, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో భేటీ అయిన విషయంపై అడిగిన ప్రశ్నకు సిద్ధరామయ్య స్పందిస్తూ.. "డీకే శివకుమార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు. ఆయన్ను కలవడంలో తప్పేముంది?" అని ప్రశ్నించారు. మరోవైపు, సిద్ధరామయ్య, శివకుమార్ మధ్య ఆధిపత్య పోరుపై ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. కాంగ్రెస్ అధిష్ఠానానికి ఈ సమస్యను పరిష్కరించే సత్తా లేదని ఎద్దేవా చేస్తోంది. ఈ వారంలో డీకే శివకుమార్ ఢిల్లీ పర్యటనకు వెళ్లనుండటం, శనివారం జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి సిద్ధరామయ్యకు ఆహ్వానం అందే అవకాశం ఉండటంతో.. కర్ణాటక రాజకీయాలు మరింత వేడెక్కాయి.

# ఆదాయం కాదు... ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టు షాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేయాలని నిర్దేశించారు. సచివాలయంలో సోమవారం నాడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ప్రొహిబిషన్-ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్, ఎక్సైజ్ ఈడీ రాహుల్ దేవ్ శర్మ హాజరయ్యారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారు. అనధికార విక్రయ కేంద్రాలుగా తయారైన బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బెల్టు షాపులు పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి హర్యానాలో అనుసరించిన సబ్ లీజు విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం గ్రామీణ, దూర ప్రాంతాల్లో షాపులు లేకపోవడం వల్ల బెల్ట్ షాపుల సమస్య నెలకొందని అధికారులు చెప్పారు. అలాగే, పర్యావరణ పరిరక్షణలో భాగంగా... మద్యం వినియోగం అనంతరం బాటిల్ తిరిగి ఇస్తే డీఆర్ఎస్ (డిపాజిట్ రిటర్న్ స్కీమ్) కింద నగదు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు.

**పెరిగిన మద్యం విక్రయాలు**

అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు...రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2025%-%26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని... ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని అధికారులు వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ.8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు అధికారులు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరుగుదల చూపిస్తామని అధికారులు చెప్పారు.

**35 శాతం డిజిటల్ చెల్లింపులు**

మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40-47 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి... డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు. లిన్‌లో... బ్రాండ్, బ్యాచ్, లైన్‌తో పాటు తయారైన తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్లు సహా వివరాలు ఉండాలన్నారు.

# భవిష్యత్తులో సర్దుబాట్లు, ఇబ్బందులు తప్పవు

(మొదటిపేజీ తరువాయి)

మరికొంత మందిని త్వరలో నామినేట్ చేస్తామన్నారు. మొదటి నుంచి క్షేత్రస్థాయిలో పోరాటాలు చేసిన వారికి, పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడిన వారికి తగిన గుర్తింపునిచ్చామన్నారు. ఎటువంటి సిఫార్సులు లేకుండా పదవులిచ్చామని పేర్కొన్నారు. త్వరలో పార్టీ సభ్యత్వ డ్రైవ్ చేయబోతున్నామని చెప్పారు.

**శాంతి భద్రతలకు ఆటంకం కలిగితే పోలీసులకు అండగా నిలబడండి**

రాష్ట్రంలో ఎక్కడైనా శాంతి భద్రతలకు ఆటంకం కలిగితే ఆయా ప్రాంతాల్లో పోలీసులకు అండగా నిలబడాలని పార్టీ నేతలకు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చాలామందికి భయాలున్నాయని, ఐఎఎస్, ఐపిఎస్‌లకు కూడా భయాలున్నాయని చెప్పారు. పార్టీ నేతలందరూ న్యాయం వైపు నిలబడాలని, ప్రైవేట్ సెటిల్‌మెంట్లు చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి కె నాగబాబు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కాకినాడ ఎంపి ఉదరు శ్రీనివాస్, ప్రభుత్వ విప్‌లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యే దేవీ వరప్రసాద్, ఎపిఎంఐడిసి చిల్లపల్లి శ్రీనివాసరావు, శ్రీకాళహస్తిరాలయం ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ సందేశాలిచ్చిన క్రీస్తు

**- సెమీ క్రిస్మస్ వేడుకల్లో సిఎం చంద్రబాబు**



**అమరావతి - సూర్య వాస్తవం, డిసెంబర్ 22:**

క్రీస్తు త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన బాటను అనుసరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచిం చారు. ప్రపంచానికి శాంతి, ప్రేమ, సేవ వంటి సందేశాలను అందించింది క్రీస్తు అని పేర్కొన్నారు. విజయవాడలోని ఒక కన్వెన్షన్ సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యాన సోమవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. నమ్మిన సిద్ధాంతం కోసం బలిదానానికి సైతం వెనుకాడని క్రీస్తు వ్యక్తిత్వం నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని సూచించారు. రాష్ట్రంలోని 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నామని, బకాయిలు రూ.51 కోట్లు 24వ తేదీలోపు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ఈ ఏడాది రూ.20 కోట్లు కేటాయించి 2 వేల మంది లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. 26 కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మందికి డిఎస్‌సిలో శిక్షణ ఇచ్చామన్నారు. 500 మందికిపైగా ఎంపికయ్యారని చెప్పారు. 2014 -18 మధ్య 977 చర్చిలకు రూ.70 కోట్లు మంజూరు చేశామని, వీటిలో 377 చర్చిల నిర్మాణం పూర్తయ్యిందన్నారు. మిగిలిన వాటిని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, యార్లగడ్డ వెంకట్రావు, తంగిరాల సౌమ్య, ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ కెఎస్ జవహర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఈ క్వాంటం ప్రోగ్రామ్ కోసం కేవలం 10 రోజుల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో 51 శాతం మంది మహిళా విద్యార్థులే ఉండటం విశేషం. అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులను సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. తన ప్రసంగంలో సీఎం చంద్రబాబు ఏపీలో క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక రోడ్‌మ్యాప్‌ను వివరించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 3 వేల మందికి ఉన్నత స్థాయి శిక్షణ ఇవ్వనున్నారు. వీరి నుంచి ఎంపిక చేసిన 100 మంది విద్యార్థులకు ఐబీఎం, టీసీఎస్ వంటి ప్రముఖ కంపెనీలతో పాటు కేంద్ర ప్రభుత్వ సంస్థలైన సీఎస్ఐఆర్, సీడాక్, నేషనల్ క్వాంటం మిషన్‌లలో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తారు. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా, రాబోయే మూడేళ్లలో ఏపీ నుంచి లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి అభయ్ కరాండికర్, ఐఐటీ చెన్నై డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి, వైసర్ డైరెక్టర్ ప్రాచీ వఖారియా వంటి ప్రముఖులు పాల్గొననున్నారు.

# 8 నుంచి 'ఆవకాయ్ అమరావతి'

(మొదటిపేజీ తరువాయి)

విజయవాడలో ఉత్సవాలు నిర్వహించనున్నామని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టరును సచివాలయంలో సోమవారం విడుదల చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. పర్యాటక శాఖ, టీమ్‌వర్క్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్లు ఖర్చు చేస్తోందని చెప్పారు. పున్నమి ఘాట్, భవానీ ఐల్యాండ్‌లలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రవేశం ఉచితమని తెలిపారు. పర్యాటక రంగం, ప్రజా సంబంధాలను మెరుగుపరచడంలో సంస్కృతిని ఒక బలమైన పిల్లర్‌గా మార్చాలనే ప్రభుత్వ దార్శనికతకు ఈ కార్యక్రమం ప్రతిరూపమని చెప్పారు. రాష్ట్రంలోని సుసంపన్నమైన కథా సంప్రదాయాలు, సినిమా, సాహిత్యం, ప్రదర్శన కళలను ఘనంగా చాటాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దార్శనికతలో భాగంగా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుందని చెప్పారు. తెలుగు కథలు, సినిమాలకు జాతీయ స్థాయిలో పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని, అమరావతి-విజయవాడ ప్రాంతాన్ని ఒక సమకాలీన సాంస్కృతిక రాజధానిగా మార్చడమే ఈ ఉత్సవం లక్ష్యమన్నారు. నేటి తరానికి కళలపై మక్కువ కల్పించాలని, భవిష్యత్తు తరాలకు సాహితీ ప్రక్రియను తెలపాలన్న ఉద్దేశంతో పెద్దయెత్తున నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

**ఉగాదికి నంది అవార్డులు**

రాష్ట్ర ప్రభుత్వం నుంచి సినిమా, నాటకోత్సవానికి నంది అవార్డులను ఉగాదికి అందజేయాలనే ఆలోచన చేస్తున్నామని దుర్గేష్ తెలిపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, ఆయన కూడా సుముఖంగానే ఉన్నారని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం కీలక సమావేశం నిర్వహించనుందన్నారు. తొలుత సినిమాటోగ్రఫీ, హోంశాఖ ఉన్నతాధికారులు సమావేశమై తరువాత సినీ ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తామన్నారు.

**ఉత్సవాలకు రూ.50 కోట్ల వరకు ఖర్చు : అజయ్ జైన్**

ముఖ్యమంత్రి మార్గదర్శకాలు మేరకు 2026లో పలు ఉత్సవాలను నిర్వహించనున్నామని పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ వెల్లడించారు. విశాఖ అరకు, కడపలో గండికోట, ఫ్లెమింగో బర్డ్స్, అంబేద్కర్ కోనసీమ బోటింగ్ వంటి ఉత్సవాలను డిసెంబరు, జనవరిలో నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున రూ.40 కోట్ల నుంచి రూ.50 కోట్లు ఖర్చు చేయనున్నామని వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన విజయవాడ ఉత్సవాలకు కూడా రూ.5 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు.

# సంపాదకీయం

## రాష్ట్రాలపై ఉపాధి భారం

**జి** రామ్ జి బిల్లును గురువారం లోక్‌సభ ఆమోదించింది. ఇది చట్టం కాబో తున్నది. అయితే సరికొత్త చట్టం కాదు. ఇప్పటికే ఇది అమలులో ఉన్నది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 గా నిన్నటి వరకు అమలులో ఉన్నది. రాష్ట్రపతి ఆమోదంతో కొత్త పేరు అమలులోకి వస్తుంది. అందులో ఏ అంశాలున్నాయనే విషయం పెద్దగా చర్చించాల్సిన అవసరం లేదు. గ్రామాలలో ఉన్న పేదలకు ప్రత్యేకించి వ్యవసాయ కూలీలకు ఈ చట్టం ఉపాధిని కల్పిస్తున్నది. దాని మీద చర్చలు ఎన్నో జరిగాయి. విమర్శలు, ప్రతి విమర్శలు మరెన్నో వచ్చాయి. అయితే నిరుపేదలకు ఈ చట్టం ఎంతో మేలు చేస్తుందనే విషయంలో ఎటువంటి సందేహం లేదు. అయితే ఈ చట్టంలో గతంలో ఉన్న ముఖ్యమైన అంశం మారిపోతున్నది. అది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా విషయం. గతంలో ఈ పథకం బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదే. కానీ కొత్త చట్టం ద్వారా ఖర్చులో రాష్ట్రాలపై భారం మోపనున్నది. బడ్జెట్‌లో 60 శాతం కేంద్రం నుంచి, 40 శాతం రాష్ట్రాలు భరించాల్సి ఉంది. ఇంకా కూలీల శ్రమ యంత్రాల వాడకం పైన కూడా కొన్ని నిర్ణయాలు చేశారు. అంతేకాకుండా అత్యంత ముఖ్యమైనది, కూలీల డిమాండ్‌ను బట్టి కాక, ప్రభుత్వాల నిర్ణయాలను బట్టి పనులను కల్పిస్తారు. గతంలో కనీసం వంద రోజుల పని దినాలను కల్పించాల్సి ఉంది. కాని దానిని 125 రోజులకు పెంచారు. ఇది కేవలం కంటితుడుపు మాత్రమే. కానీ ఈ రోజు రాష్ట్రాలు ఇందులో ఆర్థికంగా తమ బడ్జెట్‌లను వెచ్చించాలి. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వాలు ఆ వాటాను కల్పించకపోతే, ఆ పథకం అమలు సాధ్యం కాదు. ఇప్పటికే చాలా పథకాల్లో ఇటువంటి షరతులు విధించి, పథకాలనే నిలిపివేసిన ఘటనలున్నాయి. ఎస్సి, ఎస్టి, బిసి విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ పథకం అందులో భాగమే. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటాలను వెచ్చించకపోవడం వల్ల కేంద్రం నిధులను విడుదల చేయడం ఆపేసింది. పంజాబ్ రాష్ట్రంలో ఈ స్కాలర్ షిప్స్ సమస్య ప్రభుత్వాన్నే మార్చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలను రేపు కూలీల ముందు దోషులుగా నిలబడే పరిస్థితి రాబోతున్నది. అంటే జి రామ్ జి పథకం రేపు రాష్ట్ర ప్రభుత్వాల నిస్సహాయతను బజారులో నిలబట్టే పరిస్థితి రాబోతున్నది. దానితో పథకమే ప్రశ్నార్థకం కాబోతున్నది. కేంద్ర ప్రభుత్వం ఆశిస్తున్నది కూడా అదే. క్రమంగా ఈ పథకాన్ని ఆచరణలో రద్దు చేయాలన్నదే ఉద్దేశం. ఇప్పటికే దేశంలోని చాలా రాష్ట్రాలు తమ బడ్జెట్‌ల ద్వారా అమలులో ఉన్న పథకాలనే కొనసాగించలేని పరిస్థితిలో ఉన్నాయి. ఉద్యోగుల జీతాలు, పెన్షన్‌లను సరైన సమయంలో చెల్లించలేని దీనస్థితిలో ఉన్నాయి. వాటికితోడు ఎన్నికల్లో గెలవడానికి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకోకుండా చేసిన వాగ్దానాలు రాష్ట్ర ప్రభుత్వాలకు గుదిబండలుగా మారిపోయాయి. వీటన్నింటిని నిర్వహించడానికి బ్యాంకులనుంచి అప్పులు తీసుకోవడానికి రిజర్వు బ్యాంకు అనుమతి కోసం విరామం లేకుండా ప్రయత్నిస్తున్నాయి. ఒక్కొక్క రాష్ట్రం తమ అప్పుల పరిమితులను దాటిపోయాయి. దీనితో చాలా రాష్ట్రాలు తమ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవడానికి ప్రభుత్వ భూములను అమ్మకానికి పెడుతున్నాయి. ఇది ఎక్కడి దాకా వెళ్తుందో తెలియదు. సరిగ్గా ఈ పరిస్థితిలో గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తమ బడ్జెట్ నుంచి నిధులను కేటాయించడమంటే అది వాస్తవ విరుద్ధమే అవుతుంది. ఇది మరింత సంక్షోభానికి దారి తీసే అవకాశముంది. అంతిమంగా ఈ పథకమే ఆగిపోయే పరిస్థితులున్నాయి. ఈ పథకాన్ని మొదటి నుంచి బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం వ్యతిరేకత దృష్టితోనే చూస్తున్నది.కానీ, ఖర్చు గానీ ఏనాడు డిమాండ్‌కు తగ్గట్టుగా లేవు. దానికి తోడు కార్డులను తొలగించడం అనేది ఒక నిత్య కార్యక్రమంగా పెట్టుకున్నారు. గత రెండేళ్లలో దాదాపు 50 లక్షల కార్డులను దేశవ్యాప్తంగా తొలగించారు. అంతేకాకుండా ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి చేయాల్సినంత ప్రయత్నం చేశారు. ఇప్పుడు ఈ చట్టం అంతిమ సమాధి. దీనికి బిజెపి సామాజిక నేపథ్యమే కారణం. ఈ పథకాన్ని గ్రామాల్లోని ధనిక, మధ్య తరగతి రైతులు వ్యతిరేకిస్తూనే ఉన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులోకి వచ్చిన తర్వాత కూలీలలో వేతనం డిమాండ్ పెరిగిందని, తమ పొలాల్లో పని చేయడానికి ముందుకు రావడం లేదని వాళ్లు వాదిస్తున్నారు. అంతేకాకుండా కూలీలలో పెరిగిన ఈ స్వేచ్ఛ గ్రామాల్లో వ్యవసాయ కూలీ పెరుగుదల అనివార్యమైందని, దానితో వ్యవసాయ ఖర్చులు పెరిగాయని రైతులు తమ వ్యతిరేకతను బహిరంగంగానే వ్యక్తంచేస్తున్నారు. గ్రామాల్లో ఈ వర్గమే బలమైనది. ఓట్లు గాని, ఇతర ఏ రాజకీయ ప్రయోజనాలకు గానీ ఈ వర్గమే ఆధారం. ఇది వర్గం, కులాల రీత్యా ఆధిపత్యం కలిగి ఉంది. అందువల్ల ఈ పథకానికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టడమంటే ఆధిపత్య కులాలకు, వర్గాలకు అండగా నిలబడడమే. దీని వల్ల బిజెపి ఆధిపత్య కులాల్లో బలాన్ని స్థిరం చేసుకోవడానికి వీలవుతుంది. బెంగాల్‌లో నూటికి 50శాతం మంది ఎస్‌సిలు, ఎస్‌టిలు, ముస్లింలు ఉన్నారు. వీళ్లంతా భూమిలేని నిరుపేదలే. దాని వల్ల ఈ వర్గాలకు వ్యతిరేకింగా మధ్య తరగతి వర్గం కూలీలను సమీకరించే పనిలో పడ్డారు. అందుకే ఈ చట్టం ద్వారా మరో ప్రయోజనం పొందాలని పథకం వేశారు. అదే పేరు మార్పు. అందులో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించి, రామ్ పేరును చేర్చడం రెండో ప్రయోజనం. ఎందుకంటే ఇక్కడ పరోక్షంగా ముస్లింల మీద వ్యతిరేకత రెచ్చగొట్టడం. మహాత్మా గాంధీ పేరును తొలగించడం వల్ల జరిగే చర్చలో పరోక్షంగా ముస్లింల విషయాన్ని చేర్చి తమకు అనుకూలంగా దీనిని మలుచుకోవడంలో సఫలీకృతం కావాలని ఆలోచన చేస్తున్నారు. మహాత్మాగాంధీ పైన బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ వర్గాలకు మొదటి నుంచి సదాభిప్రాయం లేదు. అది మహాత్మా గాంధీ హత్యతోనే బయట పడింది. మహాత్మా గాంధీని హత్య చేసిన నాథ్‌రామ్ గాడ్సే హిందూ మహాసభ నాయకుడు. ఆర్‌ఎస్‌ఎస్‌లో కూడా పనిచేశాడని చరిత్రలో ఉన్న విషయం. అదే విధంగా మహాత్మా గాంధీ హత్యానంతరం ఆర్‌ఎస్‌ఎస్ శ్రేణులు మిఠాయిలు పంచుకున్నాయని అప్పటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ గోల్వాల్కర్‌కు రాసిన ఉత్తరంలో పేర్కొన్నారు. అంతేకాకుండా 2014లో అప్పటి బిజెపి ఎంపి సాక్షి మహరాజ్ నాథ్‌రామ్ గాడ్సే జాతీయ వీరుడు అని ప్రకటించారు. అదే విధంగా ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన నాయకుడు రాజ్‌భయ్యా నాథ్ గాడ్సేను సమర్థిస్తూ మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. అదే విధంగా నాథ్‌రామ్ గాడ్సేకు ఆశ్రయం ఇచ్చిన వాళ్లలో సావర్కర్ ప్రధానమైన వ్యక్తి. ఆయన అనేక సార్లు గాంధీని విమర్శించిన సందర్భాలు ఉన్నాయి. అయితే గత కొన్ని రోజుల క్రితం ప్రధాని నరేంద్ర మోడీ వీర్ సావర్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, తమ అనుబంధాన్ని చాటుకున్నారు. అయితే బిజెపి మహాత్మా గాంధీని ప్రత్యక్షంగా విమర్శించిన సందర్భాలు తక్కువ. అదే విషయాన్ని గత రెండు రోజుల క్రితం పార్లమెంట్‌లో ఆ పార్టీ ప్రకటించింది. మహాత్మా గాంధీ జయంతిని స్వచ్ఛ అభియాన్‌గా జరుపుకుంటున్న విషయాన్ని కూడా ప్రకటించారు. అది నిజమే. ఇక్కడ గమనించాల్సింది మహాత్మా గాంధీ మీద కోపం ఆయన మీద కాదు. ఆయన ఏ విధానాలను అవలంబించి ముస్లింలను సోదరులుగా చూడాలని ప్రకటించారో ఆ అంశం వాళ్లకు నచ్చదు. ఇప్పుడే ఈ విషయాన్ని లేవనెత్తి, పేరు మార్చడానికి రాబోయే బెంగాల్ ఎన్నికలే కారణం. అక్కడ ముస్లింల మీద వ్యతిరేకతను రెచ్చగొట్టి మిగతా సమాజాన్ని తమ వైపు తిప్పుకోవడానికి ఈ చర్చ వాళ్లకు అవసరం. భారత దేశంలో ముస్లింలు ఉండి హిందూ సమాజాన్ని అవహేళన, దాడులు చేస్తున్నారంటే మహాత్మా గాంధీ విధానాలే కారణమని బిజెపి చెప్పదలచుకున్నది. రాబోయే రోజుల్లో మహాత్మా గాంధీ సెక్యులరిజం, సర్వమత సమానత్వం అనే అంశాలమీద వాళ్లు కాకుండా, వివిధ వ్యక్తులతో మాట్లాడించి, ముస్లిం వ్యతిరేకతను తాము ఓట్లుగా మార్చుకునే ప్రయత్నం చేస్తారు. జి రామ్ జి పేరును బాగా ప్రచారం చేయడం ద్వారా మరో ప్రయోజనాన్ని ఆశిస్తున్నారు. మహాత్మా గాంధీ పేరును తొలగించడం మీద విమర్శలు రాముని మీదికి మళ్లించి, వీళ్లంతా రాముని వ్యతిరేకులు, హిందూత్వ వ్యతిరేకులు అని చెప్పడం ద్వారా హిందూ భక్తులను కూడా ఇందులో భాగస్వాములను చేసి, దానిని సంఘటితం చేయాలనుకుంటున్నారు. మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా వారి హిందూత్వ ఎజెండా ఉచ్ఛస్థాయికి చేరింది. ఇక వాళు దేనిని సహించే స్థితిలో లేరు. అంతిమంగా హిందూత్వ భావాలను తమ ఎన్నికల ప్రయోజనాలకు వినియోగించుకొని ప్రయోజనం పొందాలని చూస్తున్నారు. నూటికి ఇరవై మందిగా ఉన్న ఉన్నత ఆదాయ వర్గాలను తమ గుప్పిట్లో పెట్టుకోవడం వల్ల ప్రభుత్వాలను తారుమారు చేసే పథకాన్ని అమలు చేస్తున్నారు.

# ఏడీసీసీ బ్యాంక్ ఛైర్మన్‌ను కలిసిన నియోజకవర్గ సింగిల్ విండో అధ్యక్షులు




**కదిరి– సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గానికి చెందిన సింగిల్ విండో అధ్య క్షులు జిల్లా సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ కేశవరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశానుసారం సింగిల్ విండో అధ్యక్షులుగా నూత నంగా ఎంపికైన సందర్భంగా సోమవారం అనంతపురం పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ ఛాంబర్‌లో కదిరి మండలం గొల్లోల్ల చెరువు సింగిల్ విండో అధ్యక్షుడు నాగూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సింగిల్ విండో అధ్యక్షులు ఛైర్మన్‌ను కలిశారు. శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ వస్త్రాన్ని, ప్రసాదాన్ని ఛైర్మన్ కేశవరెడ్డికి అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం సొసైటీలకు సంబంధించి రైతులకు అందుతున్న ప్రభుత్వ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించాలని ఛైర్మన్ కేశవరెడ్డి సింగిల్ విండో అధ్యక్షులకు సూచించారు. ప్రభుత్వ పథకా లను రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా చూడాల న్నారు. సొసైటీల ద్వారా రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో రికవరీ అయ్యేవిధంగా సొసైటీ సిబ్బందికి చెప్పాలని.. సిబ్బందికి తోడు మీరు కూడా రుణాల రికవరీలో భాగస్వాములు కావాలని ఛైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి మండలం గొల్లోల చెరువు సింగిల్ విండో అధ్యక్షులు నాగూరి శ్రీనివాసరెడ్డి, మల్లయ్యగారి పల్లి సొసైటీ అధ్యక్షులు బత్తలపల్లి రామచంద్ర నాయుడు, నల్లచెరువు సొసైటీ అధ్యక్షులు వెంకటరమణ, తలుపుల సొసైటీ అధ్యక్షుడు ఓబులరెడ్డి గాండ్లపెంట సొసైటీ అధ్యక్షులు రామాంజులు రెడ్డి, నంబూలపూలకుంట, సొసై టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు, టి.సదుం సొ సైటీ అధ్యక్షులు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలి

**- ఈఓఆర్‌డికి వినతిపత్రం**
**- అందజేసిన సీపీఐ నాయకులు**



**రాయదుర్గం - సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** ఉపాధి హామీ చట్టాన్ని నీరు కారుస్తున్న కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే సవరణ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాం 2005లో తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నీరు గారిచేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ చట్టాన్ని రద్దుచేసి వికసిత్ భారత్ గ్రామీణ రోజ్ గార్ అభిజిత్ మిషన్ పేరుతో పథకంగా మార్చేందుకు నిర్ణయం తీసుకుంది. ఇది మహాత్మా గాంధీ పేరుని పూర్తిగా తొలగించి బాపుగా మార్చడం గాంధీజీని కించపరచడమే? ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి. ఇంతవరకు కేంద్రం 90 శాతం రాష్ట్రం 10శాతం ఉపాధి హామీ పనులకు ఖర్చు పెట్టేవారు. ఇప్పుడు మార్పు చేస్తూ కేంద్రం 60 శాతం మాత్రమే కేటాయించి మిగిలింది రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెబుతుంది. ఇది నష్టదాయకం కాదా రాష్ట్రంలో 7000 కోట్ల రూపాయలు ఖర్చులో రాష్ట్రం 20200 కోట్లు భరించాల్సి వస్తుంది ముందే అప్పుల పాలైన రాష్ట్ర ప్రభుత్వం పై ఇది ఒక భారం ఎంతో రాష్ట్రాలపై భారం పడదే కాక రాష్ట్రం దివాలా చేసే పరిస్థితి ఉపాధి హామీ పథకానికి కేంద్ర నిధుల్లో కోత విధించే కుట్ర పంపారు.

ఇతర ఏ పనులు లేనప్పుడు ఏడాదిలో రెండు వందల రోజులు పని ఇచ్చే హక్కు ఎప్పుడైనా ఉంది 2005 చట్టంలో ఉంది ఇప్పుడు దానిని ప్రభుత్వం మార్చి నూరు రోజులు నుండి 120 రోజులకు పెంచినట్లు ప్రభుత్వం చెబుతున్న దీనికి తగ్గనిధులు ప్రభుత్వంతో ఉండాలి కదాప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పని చేసే కార్మికులకు200 రోజులు పని దినాలు కల్పించాలి. కూలీలకు తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలి. ఉపాధి హామీ పనులకు తగిన నిధులు కేటాయించాలి. గతంలో మాదిరిగానే ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో దశలవారిగ ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రెష్, ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి, ఆంజనేయులు సిపిఐ రాయదుర్గం పట్టణ కార్య దర్శి రవి, సిపిఐ నాయకులు దుర్గన్న, తాలూకా అధ్యక్షులు కోశాధికారి కుమార్, నాగయ్య రుద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రచారంలో నిజమెంత

**విజయవాడ - సూర్య వాస్తవం**

వైసీపీ అధినేత జగన్ అనేక మంది నాయకులను వచ్చే ఎన్నికలలో పక్కన పెట్టేస్తారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా కొడాలి నాని, ఆర్కే రోజా, ఆళ్ల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విడదల రజని ఇలా అనేక మంది నేతలకు ఈ సారి నియోజకవర్గాలను మార్చడమో... లేక పక్కన పెట్టడమో చేస్తారన్న ప్రచారం ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తుంది. చాలా నియోజకవర్గాల్లో జగన్ సీనియర్ నేతలకు ప్రత్యామ్నాయంగా యువ నేతల కోసం చూస్తున్నారని అంటున్నారు. అందులో నిజమెంత అన్నది మాత్రం వైసీపీ నేతలు చెప్పకపోయినా.. 2029 ఎన్నికల్లో మాత్రం జగన్ అలాంటి సాహసం చేయకపోవచ్చన్న అభిప్రాయం మాత్రం బలంగా పార్టీ లోనే వినపడుతుంది. 2024 ఎన్నికల్లోనే మంత్రులను, ముఖ్యమైన నేతలను నియోజకవర్గాలను మార్చి జగన్ చేతులు కాల్చుకున్నారు. ఈసారి కూడా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని నగిరి నియోజకవర్గానికి, ఆళ్ల



రామకృష్ణారెడ్డిని సత్తెనపల్లికి, విడదల రజనీని రేపల్లెకు పంపాలని దాదాపు డిసైడ్ అయ్యారన్న ప్రచారం ఉంది. ఇక ఆర్కే రోజాకు ఈసారి ఎక్కడా సీటు ఇవ్వకుండా అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ ఇస్తామన్న హామీ ఇస్తారంటున్నారు. ఇందులో నిజం లేదని చెబుతున్నారు. ఎందుకంటే ఇప్పటికే ఆ యా నియోజకర్గాల్లో ఆ నేతలు విపరీతంగా పార్టీ కోసం పనిచేస్తున్నారు. కొత్త నాయకత్వం వస్తే మళ్లీ రెండు గ్రూపులవుతాయి. అందువల్ల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. పైగా ఈ నేతల వల్ల పార్టీకి నష్టమేమీ లేదని, అటువంటి వారిని ఎందుకు తప్పిస్తారన్న ప్రశ్న ఎదురవుతుంది. వైసీపీని బద్నాం చేయడానికి కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మవద్దంటూ నేతలకు వైఎస్ జగన్ ఇటీవల వారికే స్పష్టత ఇచ్చినట్లు తెలిసింది. నియోజకవర్గాల్లో కష్టపడి పనిచేయాలని, ప్రజాసమస్యలపై స్పందిస్తూ ఆందోళనకు దిగాలని జగన్ వారికి సూచించినట్లు సమాచారం. క్యాడర్ ను కూడా కాపాడుకుంటూ ప్రజల పక్షాన నిలస్తే టిక్కెట్ అదే వస్తుందని జగన్ చెబుతుండటంతో వారికి భరోసా వస్తుందట. పెద్దిరెడ్డినే తీసుకుంటే ఆయన తన నియోజకవర్గమైన పుంగనూరును వదిలపెట్టి బయటకు వచ్చే ప్రసక్తి ఉండదని చెబుతున్నారు. అలాగే కొడాలి నానిని మించిన నేత గుడివాడలో దొరకడం కూడా వైసీపీకి కష్టమే అవుతుందని, అందువల్ల జగన్ ఆ రిస్క్ ఎందుకు తీసుకుంటారన్నది పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నటాక్.

## సఖి సురక్ష ఆరోగ్య పరీక్షలు



**కదిరి – సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** కదిరి మున్సిపల్ కార్యాలయంలో మెప్మా మహిళా గ్రూప్ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు చేయు "సఖి సురక్ష" ఉచిత శిబిరాన్ని ప్రారంభించారు. కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ కె ఎస్ దిల్షాదున్నిసా బహావుద్దిన్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన తో, రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల శాఖ మాత్యులు నారాయణ ఆధర్వంలో మెప్మా మహిళా గ్రూప్ సభ్యులకు "సఖి సురక్ష" కార్యక్రమంలో భాగంగా మహిళా గ్రూప్ సభ్యులు 30 సంవత్సరాలు పైబడిన వారు అనారోగ్యం పాలు కాకూడదని, వారు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందనే ఆలోచనతో వారికి ఉచితంగా 5 లక్షల రూపాయల వరకు వారి ఆరోగ్యం రక్షించే కార్యక్రమంలో భాగంగా ఖర్చు చేయనున్నట్లు, ముఖ్యమంత్రివర్యులు, రాష్ట్ర మంత్రివర్యుల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అని తెలిపారు అందులో భాగంగా ఈరోజు కదిరి మున్సిపాలిటీలో మెప్మా మహిళా గ్రూపు సభ్యులకు, సఖి సురక్ష ఆరోగ్య చికిత్స శిబిరాన్ని ప్రారంభించన కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ కె ఎస్ దిల్షాదున్నిసా బహావుద్దిన్, దీనికి విశేష స్పందన లభించి, వందలాది మంది మహిళలు తమ ఆరోగ్య పరీక్షలను నిర్వహించుకోవడం జరిగింది. పరీక్షల అనంతరం వ్యాధి నిర్ధారణ చేసి తగిన చికిత్సల కోసం పేరుగాంచిన ఆసుపత్రులకు సిఫార్సు చేసి వారి ఆరోగ్యం కోసం రూ. 5 లక్షల వరకు రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చు చేస్తుందని, కావున మహిళా గ్రూప్ సభ్యులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సి ఎ ఇస్మాయిల్, బండారు మురళి, ఉట్టి ఓం ప్రకాష్, బొబ్బిలి రవి, పాశం రమణా నాయుడు, కదిరి మున్సిపల్ మెప్మా టిఎంసి శివ కుమార్, సిఓలు గిరి, కృష్ణమూర్తి, మురళి, ఆంజనేయులు,మెప్మా సంఘ నాయకులు నీరజ, ఉమాదేవి, ఫరీదా, మహిళా ఆర్పీలు, గ్రూపు సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## ఏవన్ మోటార్స్ షోరూమ్ ప్రారంభం

**- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎంపీ అవినాష్ రెడ్డి**





**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** పులివెందుల పట్టణ పరిధిలోని కడప రోడ్డు సమీపాన జీపుల స్టాండ్ వద్ద నాగూర్ అనిల్ బాబు నూతనంగా ఏర్పాటు చేసిన ఏవన్ మోటార్స్ షోరూం ను సోమవారం ఎంపీ చేతుల మీదుగా ప్రారం భించారు. ఈ షోరూం ప్రారంభానికి నాగురు అనిల్ బాబు ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డిలు, కౌన్సిలర్స్ కోడి రమణ, రాజశేఖర్ లు హాజరై నూతన షోరూంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం షో రూమ్‌లో కొబ్బరికాయ కొట్టి పూజ నిర్వహించారు. వాటిలో భాగంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన కంపెనీ మోటార్స్ అమ్మకాలు నిర్వహించి ప్రజాదరణ పొందుతూ వ్యాపార సముదాయాలను అభివృద్ధి చేసుకోవాలని పలు సూచనలు సలహాలు యజమానికి తెలిపారు. అనంతరం షోరూం యాజమాన్యం కుటుంబ సభ్యులతో కొంత సమయం ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో షోరూం కుటుంబ సభ్యులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**- ఐసీడీఎస్ సీనియర్ అధికారి బాబానూరొద్దీన్ వెల్లడి**
**- 11 ప్రాజెక్టుల్లో మొత్తం 92 పోస్టులు ఖాళీ**
**- 14 అంగన్వాడీ వర్కర్, 78 ఆయా పోస్టులు ఖాళీ**

**అనంతపురం టౌన్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** అనంతపురం జిల్లాలోని 11 ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో మొత్తం 92 ఖాళీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ శాఖ సీనియర్ అధికారి బాబా నూరొద్దీన్ సోమవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 14 మెయిన్ అంగన్వాడీ పోస్టులు ఖాళీ ఉండగా, 78 ఆయా పోస్టులు ఖాళీ ఉన్నట్లు వివరించారు. ప్రాజెక్టుల వారీగా ఖాళీల వివరాలు జిల్లా కార్యాలయంతో పాటు ఆయా ప్రాంత ప్రాజెక్ట్ కార్యాలయాల నోటీసు బోర్డులో అతికించినట్లు వివరించారు. మంగళవారం నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. అర్హులై, ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు కులం, నివాసం, పదో తరగతి మార్క్స్ మెమో, ఆధార్, వికలాంగులైతే వికలత్వ ధృవీకరణ సరిటిఫికెట్లు జత చేసి దరఖాస్తు చేయాలని సూచించారు. జిరాక్స్ కాపీలపై గెజిటెడ్ అధికారి ధ్రువీకరించి ఉండాలని స్పష్టం చేశారు. ఈ నెల 31లోగా దరఖాస్తు చేయాలని బాబా సూచించారు.

# కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే

**- ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యంగా ప్రజా దర్బార్**
**- జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి**



**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** జగన్ జన్మదిన వేడుకలను రాష్ట్రంలో పండుగ వాతావరణంలో జరుపుకు న్నారని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని, అభివృద్ధి సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, 18 నెలల్లో రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరిగిందని,కమిటీలతోనే పార్టీ బలోపేతం అవుతుందని, జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక కార్యకర్త సైనికుల్లా పనిచేసే కూటమి కుట్రలను తిప్పి కొట్టాలని, రైతులను దగా చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారంఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే అని చేతల ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు . రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు.ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడం ఏమిటి అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి పెండింగ్లో ఉన్న పనులు ఇంతవరకు పూర్తి చేయడం లో విఫల మైందన్నారు. జగనన్న రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తే వాటిని కూడా ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వం చూడడం దారుణమన్నారు. గత ప్రభుత్వంలోనే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి కావడం జరిగిందన్నారు. వచ్చిన మెడికల్ సీట్లను వెనక్కి పంపించిన ఘనత కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. పేద ప్రజల ఉసురు చంద్రబాబు నాయుడుకు కూటమి నాయకులకు తగులుతుందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే వైకాపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయన్నారు. జరగబోయే ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సంసిద్ధమై ఉండాల న్నారు. కూటమి కుట్రలను తెప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతకు ముందుగా పులివెందులని యోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతి పత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా బోయ గోపాల్



**కూడేరు – సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** భారతీయ జనతా పార్టీ(బీజేపీ)కి సంబంధించిన కిసాన్ మోర్చా జిల్లా స్థాయి సమావేశం అనంతపురంలోని జిల్లా కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన సందర్భంగా కూడేరు మండలం కొర్రకోడు గ్రామానికి చెందిన బోయ గోపాల్ ను కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ తిమ్మారెడ్డి గారు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దామోదర్ గారు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బోయ గోపాల్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి పదవి బాధ్యత ఇచ్చిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్‌కి, కిసాన్ మోర్చా రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు, ఎక్కడైనా రైతాంగ సమస్యలు తలెత్తితే బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు కోనకొండ్ల రాజేష్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. నా నియమకానికి సహకరించిన మండల నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ కిసాన్ మోర్చా బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## మంత్రి మండిపల్లిని కలిసిన నూతన సీఐలు



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** రాయచోటి నియోజకవర్గ పరిధిలోని నూతన సీఐలుగా బాధ్యతలు చేపట్టిన పలువురు అధికారులు, సీఐలు మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా,యువజన, క్రీడా శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలవ, పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా అధికారులకు నియోజకవర్గంలోనే అన్ని మండలాలలో శాంతిభద్రతల పరిరక్షణ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని తెలిపారు.

## ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతుల్లో కొనసాగించాలి




**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 22 :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును అలాగే ఉంచాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందర సిపిఐ నాయకులు నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడానికి వ్యతిరేకిస్తున్నామని కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైందని పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన చట్టాన్ని రద్దుచేసి వి బి జి రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్లో ఆమోదించిందని ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగిందేమీ లేదని సగటు వేతనం 240 కి తగ్గించిందని గత యూపీఏ ప్రభుత్వంలో చట్టాన్ని తెచ్చినప్పుడు కేంద్రం 90% నిధులు రాష్ట్రాలు 10శాతం నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే మోడీ ప్రభుత్వం రాష్ట్రాలు మీద భారం పెంచే విధంగా అడుగులు వేస్తుందని ఈ చట్టాన్ని ప్రజల ముందు బయట పెట్టకుండా ప్రజలు మేధావులు పౌర సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఆమోదించడం మంచిది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన బిల్లును ఉపసంహరించుకోవాలని సిపిఐ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు అనంతరం తాసిల్దార్ క్రాంతి కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఓబులేసు ఆంజనేయులు గంగయ్య తదితరులు పాల్గొన్నారు

## కడప ఎమ్మెల్యేను కలిసిన జబీవుల్లా



**కడప– సూర్య వాస్తవం, డిసెంబర్ 22 :** తెలుగుదేశం పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమితులైన వైస్ జబివుల్లా తన నియామకానికి సహకరించిన టిడిపి పొలిట్ భ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి ని వారి సతీమణి కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి ని సోమవారం వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించి, సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తేలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పలూరు కరీముల్లా, బాషా మోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లూరు, ముంటిమడుగులలో స్వామిత్వ గ్రామసభలు



**గార్లదిన్నె –సూర్య వాస్తవం, డిసెంబర్ 22 :** గార్లదిన్నె మండలంలోని ఇల్లూరు, ముంటిమడుగు గ్రామాలలో సోమవారం స్వామిత్వ గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో సర్వే పూర్తి అయిన లబ్ధిదారులకు 9(2) ఫారమ్‌లను సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గార్లదిన్నె మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎం.గోపాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, 9(2) ఫారమ్‌కు సంబంధించిన ఏవైనా అభ్యంతరాలు లేదా సమస్యలు ఉంటే ఫారం–19 ప్రకారం అభ్యర్థనలు సమర్పించాలని సూచించారు. వచ్చిన సమస్యలను ఏడు రోజుల్లోగా పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ గ్రామసభలలో గార్లదిన్నె పంచాయతీ కార్యదర్శి ఖాదరవళి, ఇల్లూరు పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, ముంటిమడుగు పంచాయతీ కార్యదర్శి,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, ఇల్లూరు గ్రామంలో ఎంపీడీవో ఎం గోపాల్, సంబంధిత అధికారులు, సిబ్బంది,బోయ రామాంజ నేయులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతురాలు శిరీష కుటుంబానికి ఆర్థిక సాయం

**- కువైట్ ప్రవాసాంధ్రులకు అభినందనలు తెలియజేసిన సీఐ కృష్ణం రాజు నాయక్**



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** వీరబల్లి మండలానికి చెందిన శిరీష అనే వివాహిత డిసెంబర్ 10వ తేదీన కువైట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందింది. ఆమె కుటుంబానికి కువైట్‌లో ఉన్నటువంటి ప్రవాసాంధ్రులు రూ. 2,10,000లు నగదును లక్కిరెడ్డిపల్లి సిఐ కృష్ణంరాజు నాయక్‌కు అందజేశారు. సోమవారం ప్రవాస ఆంధ్రులు అందజేసిన నగదును మొత్తాన్ని ఆమె కుటుంబ సభ్యులకు లక్కిరెడ్డిపల్లి సీఐ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ నగదును పాప పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. ముందుకు వచ్చి ఆమె కుటుంబానికి అండగా నిల్సిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.జీవనోపాధి కోసం కువైట్ కి వెళ్లిన తమ భార్యను కోల్పోయినప్పటికీ తమ కుటుంబానికి బాసటగా నిలిచిన ప్రతి ఒకరికి ప్రతేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఏడీసీసీ ప్రెసిడెంట్ కలిసిన

## సింగల్ విండో చైర్మన్



**గాండ్లపెంట – సూర్య వాస్తవం, డిసెంబర్ 22 :** స్థానిక సొసైటీ ప్రెసిడెంట్ రామానుజన్ రెడ్డి సోమవారం అనంతపురం జిల్లా ప్రెసిడెంట్ను కేశవరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులసమస్యలను ఎల్టి దుర్గ కాలిక రుణాలుగా నిలిచిపోయాయని వారి దృష్టికి తీసుకువెళ్లామని తెలియజేశారు. దీర్ఘకాలిక రుణాలను ఎండోర్స్మెంట్ రూపంలో అప్పుదారుల నుండి విముక్తి కలిగించుటకు జిల్లా ప్రెసిడెంట్ కేశవరెడ్డి సముషితం వ్యక్తం చేశారు.

## ఏసీబీ వలలో ట్రాన్స్కో ఏఈ డ్రైవర్

**- రైతు నుంచి రూ.15 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం**



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** రాయచోటి విద్యుత్ శాఖ పరిధిలో గాలివీడు సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ సత్యమూర్తి, అతని డ్రైవరు రైతు నుంచి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. కడప రేంజ్ అవినీతి నిరోధక శాఖ డి.ఎస్.పి జి సీతారామారావు ఆధ్వర్యంలో సోమవారం అవినీతి పై చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైంది. గాలివీడు మండలం ఎగువ గొట్టివీడు గ్రామం కుమ్మర పల్లెకు చెందిన రైతు ఎర్రయ్య గారి నాగేశ్వర తన పొలం వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు గాలివీడు మండలం సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ సత్యమూర్తిని కలిశారు. పొలం వద్ద ట్రాన్స్ఫర్ ఏర్పాటుకు గత ఏడాదిలో దరఖాస్తు చేసుకు న్నారు. దరఖాస్తు ఆధారంగా ట్రాన్స్ కో అధికారులు పొలం ఫీల్డ్ వెరిఫికేషన్ చేపట్టి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు ప్రతిపా దనలు సిద్ధం చేశారు. ఆ మేరకు విద్యుత్ శాఖకు డబ్బులు కూడా చెల్లించారు. శాఖ పరంగా అన్ని చర్యలు తీసు కున్న పొలం వద్ద ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంలో ఇంజనీరు రెండు వారాలుగా ఆలస్యం చేస్తూ వచ్చారు. విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు 15 వేల రూపాయలు లంచం గా ఇవ్వాలని ఆ రైతును డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో రైతు చేసేది లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు డీఎస్పీ తెలిపారు. సోమవారం రాయ చోటిలోని వై జంక్షన్ శివాలయం దగ్గర రైతు యర్రయ్యగారి నాగేశ్వర నుంచి రూ.15 వేలు డబ్బులు తీసుకుంటున్న సమయంలో డ్రైవర్ ఎన్. శ్రీనివాసులతో పాటు ఏఈ సత్యమూర్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## నూతన పోలీస్ సిబ్బందికి శిక్షణ తరగతులు ప్రారంభం.....!

**- కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ పి.జగదీశ్**







**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** అనంతపురం పట్టణంలోని స్థానిక జంతలూరు గ్రామంలో ఉన్న 14వ బెటలియన్ లో కొత్తగా ఎంపిక అయిన 195 మంది ఎస్. సి. టి. పోలీస్ కానిస్టేబుల్ లకు 9 నేల శిక్షణ ఇవ్వడానికి కై అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అయిన మాట్లాడుతూ.... పోలీస్ అంటే క్రమశిక్షణతో మెల గాలని... ఇది మీ జీవితంలో అత్యంత కీలకమైన ఘట్ట మని ప్రజల శాంతి భద్రతలకు ప్రజా ప్రశాంతత కొరకు పాటుపడాలని పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ ప్రభు కుమార్, అడిషనల్ కమాండెడ్ కేశవరెడ్డి, డి.ఎస్.పి శివారెడ్డి,అసిస్టెంట్ కమాండ్ మహబూబ్ భాష, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తలారి పెద్దయ్య, ట్రైనింగ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## మేరీ వృద్ధాశ్రమానికి దుప్పట్ల విరాళం



**నాయుడుపేట– సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** నాయుడుపేట పట్టణంలోని మేరీ వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు చెన్నై నగరానికి చెందిన మాధవరం ఫ్రెండ్స్ విలేజ్ మినిస్ట్రీ ప్రతినిధులు దుప్పట్లను పంపిణీ చేశారు. శీతాకాలంలో వృద్ధుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మేరీ వృద్ధాశ్రమం నిర్వాహకులు సునీత బెన్నీ మాట్లాడుతూ, వృద్ధుల సంక్షేమానికి దోహదపడేలా సహకారం అందించిన మాధవరం ఫ్రెండ్స్ విలేజ్ మినిస్ట్రీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ పాండ్యరాజ్, రాజా, శోభన్ రాజ్, లత, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు. సేవాభావంతో ముందుకొచ్చిన వారి సహకారం అభినందనీయమని ఆశ్రమ నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

- రూ. 13.90 లక్షల విలువైన 6 ఎర్రచందనం దుంగలు స్వాధీనం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు ముమ్మర దాడులు నిర్వహిస్తున్నారు. టి.సుండుపల్లి మండలంలో జరిగిన తాజా దాడికి సంబంధించిన వివరాలను రాయచోటి సబ్ డివిజన్ పోలీస్ అధికారి (డీఎస్పీ) ఎం.ఆర్. కృష్ణమోహన్ సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వెల్లడించారు. డీఎస్పీ పర్యవేక్షణలో, రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె. రోషన్, టి.సుండుపల్లి ఎస్.ఐ. ఎస్.కె.ఎం. హుస్సేన్, జిల్లా ఆర్.ఎస్.టి.ఎఫ్. ఇన్స్పెక్టర్ ఎ. మోహన్ కుమార్ తమ సిబ్బందితో కలిసి సోమవారం ఉదయం 11:30 గంటలకు సుండుపల్లి మండలం, గువ్వలదిన్నె వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎర్రచందనం తరలిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 139 కేజీల బరువు గల 06 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 13 లక్షల 90 వేల రూపాయలు ఉంటుందని డిఎస్పీ తెలిపారు.

**ముద్దాయిలు**

1. ముద్దిన్ని మల్లికార్జున (33, అక్కంపల్లి),
2. గురిగింజకుంట శ్రీనివాసులు నాయుడు (35, వీరబల్లి మండలం).

నిందితులు కర్ణాటక స్మగ్లర్లతో సంబంధాలు కలిగి ఉండి, స్థానికులను అక్రమ రవాణా వైపు మళ్లిస్తున్నట్లు విచారణలో తేలింది. పరారీలో ఉన్న స్మగ్లర్ల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని డీఎస్పీ తెలిపారు. ఎర్రచందనం స్మగ్లింగ్కు పాల్పడితే పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ కేసును ఛేదించిన సి.ఐ. ఎస్.కె. రోషన్, ఎస్.ఐ. ఎస్.కె.ఎం. హుస్సేన్, రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎ.మోహన్ కుమార్, పోలీసు సిబ్బందిని, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ , డిఎస్పీ అభినందించారు.

# చంద్రబాబునాయుడు నగర్‌లో ప్రీ క్రిస్మస్ వేడుకలు

**- ప్రేమ-సౌభ్రాతృత్వ సందేశంతో నిర్వహించిన వేడుకలు**







**నాయుడుపేట– సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** నాయుడుపేట పట్టణంలోని చంద్రబాబునాయుడు నగర్‌లో ప్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, నాయుడుపేట పాస్టర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్.ఎం. వినయ్ కుమార్, కురుగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్‌పర్సన్ డాక్టర్ దారా అంకయ్యల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలకు సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, క్రిస్మస్ పండుగ ద్వారా ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం వంటి మానవ విలువలను సమాజానికి చాటిచెప్పారు. తొలుత కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంలను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, పండుగలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అన్ని మతాల మధ్య సోదరభావం మరింత బలపడాలని, శాంతియుత సహజీవనమే సమాజ పురోగతికి మార్గమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పాస్టర్లు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# అనంతపురంలో కాల్పుల కలకలం

- ఆకుతోటపల్లిలో పేలిన తూట
- నిందితుడిన్ని పట్టుకోడానికి వెళ్లిన టూ టౌన్ సిఐ శ్రీకాంత్‌పై అజయ్ అనే యువకుడు కత్తితో దాడి..
- కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డ సిఐ
- వెంటనే నిందితుడు అజయ్ పై కాల్పులు జరిపిన సిఐ
- అజయ్ మద్యం మత్తులో ఓ యువకుడిపై కత్తితో దాడి..
- సిఐ కాల్పుల్లో నిందితుడు అజయ్ కాలిలోకి దూసుకెళ్లిన బుల్లెట్..
- అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో, చికిత్స పొందుతున్న సిఐ శ్రీకాంత్ నిందితుడు అజయ్







**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** అనంతపురం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అనంతపురం శివారు ప్రాంతంలో సోమవారం కాల్పుల కలకలం సంచలనం రేపింది. ఓ నిందితుణ్ని పట్టుకునేందుకు ప్రయత్నించిన సీఐపై నిందితుడు కత్తితో దాడి చేశాడు. దీంతో సీఐ రివాల్వర్‌తో కాల్పులు జరపటం కలకలం రేపింది....పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అరవింద నగర్‌కు చెందిన నలుగురు స్నేహితుల మద్యం సేవించేందుకు ఒక ఖాళీ ప్రదేశానికి వెళ్లారు. అక్కడ వారి మధ్య వివాదం చెలరేగడంతో.. అజయ్ అనే యువకుడు రాజు అనే యువకుడిపై కత్తితో దాడి చేసి అక్కడి నుంచి పారిపోయాడు. ఇక మిగతా స్నేహితుల సమాచారంతో ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అజయ్ కోసం గాలింపు చేపట్టారు.అయితే అనంతపురం శివారు ఆకుతోటపల్లిలో నిందితుడు అజయ్ ఉన్నట్లు సమాచారం రావడంతో. అనంతపురం టు టౌన్ సీఐ శ్రీకాంత్ యాదవ్ తన నిందితుడిని పట్టుకునేందుకు తనసి బ్బందితో బయల్దేరాడు. అజయ్ చెరుకు తోటలో దాక్కున్నట్టు గుర్తించి పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో నిందితుడు అజయ్ సీఐ శ్రీకాంత్ యాదవ్‌పై కత్తితో దాడికి పాల్పడ్డాడు. దీంతో సీఐ ఒక్కసారిగా గాల్లో కాల్పులు జరిపారు. అయినా అజయ్ వెనక్కి తగ్గలేదు.. మళ్లీ సీఐపై కత్తితో దాడి చేశాడు. ఇక చేసేదేమి లేక.. ఎస్ఐ అజయ్‌పై కాల్పులు జరిపాడు. దీంతో అజయ్ అక్కడికక్కడే కుప్పకూలాడు.ఇక వెంటనే అక్కడికి చేరుకున్న మిగతా సిబ్బంది. అజయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అజయ్‌తో పాటు ఎస్ఐను సైతం వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. ఇక విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సీఐను పరామర్శించారు. పోలీసులపై తిరగబడిన నిందితుడు అజయ్ ఆస్తులను జప్తు చేసేందుకు ప్రభుత్వానికి లేఖ రాస్తామన్నారు జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు.

# స్వర్ణ పంచాయతీ పనులను వేగవంతం చేయండి



**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 22 :** కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు వేంపల్లి మేజర్ పంచాయతీలో స్వర్ణ పంచాయతీ పనులను వేగవంతం చేయాలని మండల తెదేపా కన్వీనర్ సింగారెడ్డి రామముని రెడ్డి మండల తెదేపా ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర కోరారు. సోమవారం వారు గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఈవో నాగభూషణ్ రెడ్డిని కలిసి పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు తాగునీటి సమస్య పైన చర్చించారు. ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. పంచాయతీ పనులను పూర్తి చేసి ఇంటి పన్నులు, ఇంటి కులాయిల డిపాజిట్లు ఇతరత్రా అన్ని ఆన్లైన్ ద్వారానే ప్రజల నుంచి వసూలు చేయాలని కోరారు.

# ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌కు ఆర్‌కె వ్యాలీ విద్యార్థుల ఎంపిక



**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 22 :** ఒంగోలు క్యాంపస్, ఆర్కె ర్యాలీ క్యాంపస్‌లో ఇటీవల నిర్వహించిన ఇంటర్ క్యాంపస్ క్రికెట్, ఫుట్బాల్, హాకీ టోర్న మెంట్లలో ఆర్. కె ర్యాలీ క్యాంపస్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభావంతమైన ప్రదర్శన కనబరిచి ఆర్జీయూకేటీ ఇంటర్ యూనివర్సిటీ టోర్న మెంట్స్‌కు ఎంపికయ్యారు. ఈ టోర్నమెంట్స్‌లో ఆర్. కె వ్యాలీ విద్యార్థులు అన్ని విభాగాలలోనూ అత్యుత్తమ ఆటతీరుతో ఆక ట్టుకున్నారు. ఎంపికైన విద్యార్థులు ఆర్జీయూకేటీ విశ్వవిద్యా లయం తరఫున ఈ నెల, వచ్చే నెల, కేరళ యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ, సత్యభామ యూనివర్సిటీలలో జరిగే టోర్నమెంట్స్ లలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆర్కే వ్యాలీ క్యాంపస్ డైరెక్టర్ ఏవీఎస్ఎస్ కుమార్ స్వామి గుప్తా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పెనుగొండ రవికుమార్, వ్యాయామ విద్యా విభాగానికి చెందిన ఫిజికల్ డైరెక్టర్ పి.వి రమణారెడ్డి, వి.బాల ఓబయ్య మరియు సహమద్ బేగం ఎన్నికైన విద్యా ర్థులను అభినందించారు. ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్స్ లో కూడా ఆర్. కె వ్యాలీ పేరు నిలబెట్టాలని విద్యార్థులు వారు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆశా కార్యకర్తలకు పుస్తకాలు పంపిణీ

**- జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనిద్దీన్**



**వేముల – సూర్య వాస్తవం, డిసెంబర్ 22 :** వేముల ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ చేతుల మీదుగా డెంగ్యూ వ్యాధి అవగాహన కోసం ఆశా కార్యకర్తలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ మాట్లా డుతూ ప్రతి ఆశా కార్యకర్త, ఆరోగ్య కార్యకర్త ప్రతి రోజు గ్రామాలలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలని, ఎవ్వరికైనా జ్వరాలు ఉన్నట్లు అయితే వెంటనే డాక్టర్‌కి, సంబంధిత సూపర్ వైజర్‌కు తెలియజేయాలని డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల వైద్యాధికారి డాక్టర్ శరణ్య రెడ్డి, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# హకీంకు శ్రద్ధాంజలి ఘటించిన తులసిరెడ్డి

**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 22 :** వేంపల్లికు చెందిన మైనారిటీ నేత హకీమ్ ఆదివారం నాడు హార్ట్ స్ట్రోక్ తో స్వర్గస్తులయ్యారు. సోమవారం హకీమ్ పార్తివదేహానికి రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు శ్రద్ధాంజలి ఘటించారు. హకీం పవిత్ర ఆత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# కాంగ్రెస్‌పై మోడీ వ్యాఖ్యలు హాస్యాస్పదం

**- ఇవి మతిలేని మాటలు**
**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 22 :** కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేకి అని, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ చొరబాటు దారులు అస్సోంలో స్థిరపడేటందుకు కాంగ్రెస్ అన్ని విధాల సాయం చేస్తున్నదని, కాంగ్రెస్ రైతుల్ని విస్మరించిందని నిన్నటి రోజు అస్సాంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించడం హాస్యాస్పదం అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ బొంకరా బొంకరా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నట్టున్నాయి నరేంద్ర మోడీ వ్యాఖ్యలు అని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాధినేతలను భారతదేశపు పొలిమేరల నుండి తరిమి కొట్టి భారతమాత దాస్య శృంఖలాలు ఛేదించి భారతమాతకు స్వాతంత్రాన్ని ప్రసాదించడం దేశ వ్యతిరేకమా? నవభారత నిర్మాణం కోసం హరిత విప్లవం, పారిశ్రామిక విప్లవం, సమాచార విప్లవం, ఎలక్ట్రానిక్ విప్లవం తేవడం దేశ వ్యతిరేకమా? ఆధునిక దేవాలయా లుగా పేరుగాంచిన భాక్రానంగల్, నాగార్జునసాగర్, హిరాకుడ్ లాంటి సాగునీటి ప్రాజెక్టులను నిర్మించడం దేశ వ్యతిరేకమా? సమాచార హక్కు చట్టం ,గృహహింస నిరోధక చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం ఇలాంటి చట్టాలను తేవడం దేశ వ్యతిరేకమా? ఐఐటి, ఐఏఎం , ఎయిమ్స్, ఎల్ఐసి, డిఆర్డిఓ ,ఇస్రో లాంటి చారిత్రాత్మక సంస్థలను స్థాపించడం దేశ వ్యతిరేకమా? అని తులసి రెడ్డి ప్రశ్నించారు. అస్సాంలో 2016 నుంచి బిజెపి అధికారంలో ఉంది. 2014 నుంచి కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంది. మరి అస్సాంలో చొరబాటు దారులు ఉంటే దానికి ఎవరు కారణం? బిజెపి కాదా? అని తులసిరెడ్డి సూటిగా ప్రశ్నించారు

కాంగ్రెస్ పార్టీ రైతులను విస్మరించింది అనడం పెద్ద జోక్ అని తులసి రెడ్డి అన్నారు. కాంగ్రెస్ రైతు మిత్ర. వ్యవసాయాన్ని పండుగ చేసేటందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్ని విధాల ప్రయత్నించాలో అన్ని విధాల ప్రయత్నించిందన్నారు. రైతుల కోసం రుణాలు మాఫీ చేసింది. పంటల బీమా పథకం, పంట రుణాలు, పంట నష్టపరిహారం ,డ్రిప్‌ఇరిగేషన్ ,పావలా వడ్డీ, సున్నా వడ్డీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా ఇలా ఎన్నో పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టింది.

కాంగ్రెస్ పార్టీ హిమాలయాల వలె ఉన్నతమైంది, గంగా నది వలె పవిత్రమైంది ,మర్రి చెట్టు వలె విస్తృతమైంది .దేశభక్తుల పార్టీ. త్యాగధనుల పార్టీ .ఆకాశ మీద ఉమ్మివేస్తే అది తిరిగి ఉమ్మివేసిన వారి ముఖాల మీదే పడుతుంది. అదే విధంగా కాంగ్రెస్ పార్టీనీ విమర్శిస్తే విమర్శించిన వారికి అదే గతి పడుతుందని తులసి రెడ్డి హెచ్చరించారు.

# అనారోగ్య బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం

**- చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి**



**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేదల ఆరోగ్యానికి అండగా ఎన్డీఏ ప్రభుత్వం నిలుస్తోందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి పేర్కొన్నారు చేశారు. 47 మందికి రూ.22.57 లక్షల సీఎంఆర్ఎఫ్ సహాయం అనారోగ్య బాధిత కుటుంబాలకు ఊరటనిచ్చిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స ఖర్చులు భరించలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందేలా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ క్రమంలో 47 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.22,57,187 విలువ గల చెక్కులను సోమవారం ఉదయం వారి ఇంటి నందు లబ్ధిదారులకు, వారి కుటుంబ సభ్యులకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, ఆయన సతీమణి భూమిరెడ్డి ఉమా దేవి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, చికిత్స కోసం ఎవరూ ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహా యం అందేలా ప్రజాప్రతినిధులుగా నిరంతరం కృషి చేస్తా మని హామీ ఇచ్చారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులకి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ కష్ట సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం ఎంతో ధైర్యాన్నిచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు బొజ్జ మైసూరా రెడ్డి, తాళ్ళపల్లి వేంకటేశ్వర రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, ముచ్చుమర్రి మహేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వ్యక్తి ఆచూకి తెలిస్తే పోలీసులకు సమాచారం అందించండి

**- సీఐ టి.నరసింహులు**



**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 22 :** ఈ ఫోటోలోని వ్యక్తి ఆచూకి ఎవరికైనా తెలిస్తే పోలీసులకు సమాచారం అందించా లని సీఐ నరసింహులు తెలిపారు. ఈ వ్యక్తి వేంపల్లి టౌన్, పిరమిడ్ నగర్ లోని చౌడేశ్వరి గుడి దగ్గర బిక్షటన చేస్తూ ఆ ఏరియా లలో తిరుతూ ఉండేవాడని తెలిపారు. డిసెంబర్ 4 వ తేదీన వతేదీన పిరమిడ్ నగర్ లోని చౌడేశ్వరి గుడి సమీపంలో ఏపి 40 డిటి 9402 నెంబరు గల హొండా ఆక్టివా స్కూటీ ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించు కొని వెళ్ళినారని పిర్యాదు రాగా, పిరమిడ్ నగర్ లోని సీసీ కెమెరాలను పరిశీలించగా పై ఫోటోలో కనపరచిన వ్యక్తి ఆ స్కూటీ ని దొంగిలించినట్టు కనపడిందని సీఐ తెలిపారు. కావున వేంపల్లి మండల ప్రజలు ఈ వ్యక్తి సమాచారం తెలిసినచో వేంపల్లి పోలీస్ స్టేషన్ సీఐ సెల్ నెంబర్ 9121100550, ఎస్ఐ సెల్ నెంబర్ 9000789554 లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం తెలిపిన వారికి తగిన బహుమతి ఇవ్వబడునని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడునని సీఐ నరసింహులు తెలిపారు.

# వెంకన్న ఆలయంలో ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు



**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో ఈనెల 30వ తేదీ ముక్కోటి ఏకాదశి రోజు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు పత్రికాముఖంగా తెలియజేస్తూ విశ్వవాసు నామ సంవత్సరం పుష్య మాసం హేమంత ఋతువు దక్షిణాయనం మంగళవారం ..30-12-2025వ తేదీ. శ్రీ ముక్కోటి ఏకాదశి వైకుంఠ ఏకాదశి రోజున శ్రీవారి ఉత్తర ద్వార దర్శనం ఉదయం..5..గంటల నుండి శ్రీవారి దర్శనం ఉంటుందని భక్తులు అందరూ స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదము స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయం తరఫున ఇదే మా ఆహ్వానంగా స్వీకరించి ముక్కోటి ఏకాదశి వేడుకల్లో పాల్గొనవలెనని పిలుపునిచ్చారు.



# జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో సత్తా చాటిన విద్యార్థినిలు

**- అభినందించిన హెచ్ఎం**

**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 22 :** కమలాపురంలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు రెడ్డి సాయి, లక్ష్మీ నందనలు ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు .జే నాగాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, సర్టిఫికెట్లు మెమెంటోలు అందజేశారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించు కోవాలని, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా జిల్లాలో జరిగే ప్రతి సైన్స్ ఫెయిర్ కు హాజరవ్వడం ఒక నియమంగా పెట్టుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ చెరుకూరు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు శ్రీమతి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అం-దిడ్డి పార్టీ :తులసి

**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 22 :** ఎస్సీ ,ఎస్టీ, బిసి, ఓసి, మైనార్టీలు ఇలా అందరి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తులసి రెడ్డి అన్నారు. ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 6శాతం, బీసీలకు 25శాతం, ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ కల్పించిందన్నారు. 65 సంవత్సరాల క్రితమే ఒక దళితుడైన దామోదరం సంజీవయ్యను ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఎఐసిసి అధ్యక్షునిగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. దళితుడైన మల్లికార్జున కరిగే ప్రస్తుతం ఏఐసీసీ అధ్యక్షులుగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీకి బడుగు బలహీన వర్గాల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఆ పార్టీ అధ్యక్ష పదవిని గాని లేదా ముఖ్యమంత్రి పదవి గాని బడుగు బలహీన వర్గాల వారికి కేటాయించవలసిందిగా తులసి రెడ్డి సవాల్ చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, సీనియర్ కాంగ్రెస్ నాయ కులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ మూడు రోజుల పర్యటన

**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** నేటి నుండి మూడు రోజుల పాటు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ పులివెందుల పర్యటన షెడ్యూల్ ఖరారు అయినట్లు వైసిపి శ్రేణులు పేర్కొన్నారు. పత్రికా ముకంగా తెలియజేస్తూ 23.12.2025 షెడ్యూల్, సాయంత్రం 4 గంటలకు పులివెందుల చేరుకుని భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు.



24.12.2025, ఉదయం 10.30 గంటలకు పులివెందుల నుంచి ఇడుపులపాయ చేరుకుని ప్రేయర్ హాల్‌లో జరిగే క్రిస్మస్ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు ఇడుపులపాయ నుంచి పులివెందుల బయలుదేరి వెళ్ళి భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడ నివాసంలో బస చేస్తారు. 25.12.2025 ఉద యం 8.30 గంటలకు క్రిస్మస్ సందర్భంగా సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు. ఆ తర్వాత 10.30 గంటలకు పులివెందుల నుంచి తిరుగు పయనమవుతారు.

## జగనన్న పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

### - ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

**పులివెందుల–సూర్య వాస్తవం, డిసెంబర్ 22 :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన పురస్కరించుకొని ఆదివారం జిల్లా వ్యాప్తంగా, నియోజకవర్గాల వ్యాప్తంగా పండుగ వాతావరణం లో నిర్వహించిన వైకాపా నాయ కులకు, కార్యకర్తలకు, అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజే స్తున్నానని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లా డుతూ ఆదివారం జగనన్న జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా, నియోజకవర్గ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బట్టలు, పండ్లు పంపిణీ కార్యక్రమాలు, కేక్ కటింగ్ కార్యక్రమాలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. మీ చల్లని దీవెనలు జగన్మోహన్ రెడ్డికి ఎల్లకాలం ఇలానే ఉండాలని మనస్ఫూర్తిగా దేవునికోరు కుంటున్నానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంత ఆదరణ కలిగిన నాయకుని మళ్లీ మనము ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం మనపై ఉందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో ప్రతి ఒక్కరం సైనికుల పనిచేసి వైకాపా పార్టీ గెలిపి దేయంగా ముందుకు వెళ్దామన్నారు. 2029 లో జరిగే ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి వైకాపా పార్టీలో ఫలితం ఉంటుందన్నారు.



## వృత్తి విద్య నైపుణ్యాల విద్య



**డోన్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** డోన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వృత్తి విద్యా కోర్సు అకౌంటింగ్, టాక్సేషన్ విద్యార్థిని విద్యార్థులకు ఆన్ ద జాబ్ ట్రైనింగ్ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ పి.కృష్ణయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం డోన్ పట్టణం లీగల్ మెట్రాలజీ శాఖ, ఫుడ్ సేఫ్టీ ఆఫీసు, డోన్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. లీగల్ మెట్రోలజీ శాఖ ఆఫీసర్ ఎన్ నాగరాజు, విద్యార్థులకు ద్రవ పదార్థాల కొలతలు ఘన పదార్థాల బరువు కొలచడములో ఏవిధమైనటువంటి మోసాలు జరుగుతాయి ఎలా వాటిని గుర్తించాలి మరియు సూపర్ మార్కెట్లలో దొరికే వస్తువుల ప్రమాణాలను ఏ విధంగా గుర్తించాలి మొదలైన విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఎస్ కాసిం వలి, ఆహార పదార్థాలు తయారు చేయడంలో జరిగే మోసాలను ఏ విధంగా గుర్తించాలి అదే విధంగా మోసాలు జరగకుండా సమాజంలో విద్యార్థులు నిర్వహించాల్సిన పాత్ర గురించి విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా డోన్ కంజుమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కేఈ నాగరాజు వినియోగదారులకు ఏదైనా నష్టం వాటిల్లినప్పుడు నష్టపరిహారమును నష్టానికి కారణమైన వారి నుండి ఏవిధంగా పొందవచ్చు చెప్పడంతో పాటు విద్యార్థులకు వినియోగదారుల సంరక్షణ పైన అవగాహన కల్పిస్తూ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్, ఎలక్ట్రిషన్ నిర్వహించి బహు మతులను ప్రకటించడమైనది. ఈ కార్యక్రమంలో సమగ్ర వినియోగదారుల సంక్షేమ సంస్థ అధ్యక్షులు ఎస్ రామ కృష్ణారెడ్డి, అకౌంటింగ్ టాక్సేషన్ అధ్యాపకులు ధనుంజయ శెట్టి, వెంకట స్వామి పాల్గొన్నారు.




# గడువులోగా అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### - అనంతపురం కలెక్టర్ ఆనంద్



**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 22 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 385 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోపు పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. అర్జీలను పెండింగ్ లేకుండా, బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా పరిష్కరించాలని, పెండింగ్ ఉన్న బియాండ్ ఎస్ఎల్ ఏలకు త్వరితగతిన పరిష్కారం చూపించాలని, ఇందులో నిర్లక్ష్యానికి తావివ్వ రాదన్నారు. అర్జీలు మళ్ళీ రాకుండా నాణ్యతగా పరిష్కరించడం అత్యంత ముఖ్యమైనదన్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శైలజ, ఎస్డీసి తిప్పేనాయక్, సీఈఓ శంకర్, జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి తిమ్మప్ప, సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, మైన్స్ డిడి ఆదినారాయణ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, పిఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జననేత జన్మదిన వేడుకలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### - సింహాద్రి మండల వైకాపా అధ్యక్షులు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి

**సింహాద్రిపురం – సూర్య వాస్తవం, డిసెంబర్ 22 :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన పురస్కరించుకొని ఆదివారం జిల్లా వ్యాప్తంగా, నియోజక వర్గాల వ్యాప్తంగా పండుగ వాతావరణం లో నిర్వహించిన వైకాపా నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు శ్రేయోభిలాషులకు సింహాద్రిపురం మండల వైకాపా నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సింహాద్రిపురం మండల వైకాపా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రామ్మోహన్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం జగనన్న జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా, నియోజకవర్గ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బట్టలు, పండ్లు పంపిణీ కార్య క్రమాలు, కేక్ కటింగ్ కార్యక్రమాలు పలు సేవా కార్య క్రమాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. మీ చల్లని దీవెనలు జగన్మోహన్ రెడ్డికి ఎల్లకాలం ఇలానే ఉండాలని మనస్ఫూర్తిగా దేవునికోరుకుంటున్నానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంత ఆదరణ కలిగిన నాయకుని మళ్లీ మనము ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం మనపై ఉందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో ప్రతి ఒక్కరం సైనికుల పనిచేసి వైకాపా పార్టీ గెలిపి దేయంగా ముందుకు వెళ్దామన్నారు. 2029 లో జరిగే ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసు కోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి వైకాపా పార్టీలో ఫలితం ఉంటుందన్నారు.



## కాశీ విశ్వేశ్వరునికి అభిషేకాలు ప్రత్యేక పూజలు

### - ప్రత్యేక అలంకారంలో కాశి విశ్వనాథుడు

**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** పులివెందుల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి వద్ద కొలువై ఉన్న కాశీ విశ్వేశ్వర ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పరమేశ్వరునికి విశేష పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయ అస్తమానం ఆలయ అర్చకుడు హర స్వామి ఆధ్వర్యంలో కాశీ విశ్వేశ్వరునికి పంచామృత అభిషేకాలు సహస్రనామార్చన బిల్వార్చన తదితర పూజ కైకర్యాల అనంతరం కాశి విశ్వేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి సోమవారము స్వామివారికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయానికి తెల్లవారుజామున నుండే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభిషేకాలు స్వయంగా వారి చేతులమీదుగా అభిషేకిస్తూ స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేసి స్వామి వారి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు





## పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 109 వినతులు

### - వినతులు స్వీకరించిన మహిళా విభాగం డీఎస్పీ మహబూబ్ బాషా

**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** జిల్లా పోలీసు కార్యాల యంలో సోమవారం నాడు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక)" కార్యక్రమానికి ప్రజల నుండీ 109 వినతులు వచ్చాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో అనంతపురం మహిళా విభాగం డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. డీఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లా డారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా సంబంధిత ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.

## ఆలయ మరమతులకు శ్రీకాంత్ రెడ్డి కృషి అభినందనీయం

### - రానున్న రోజుల్లో ఆలయం రూపురేఖలు మారుస్తాం

**సింహాద్రిపురం – సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** సింహాద్రి పురం గ్రామంలో అతి పురాతనమైన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ మరమ్మత్తులకు సింహాద్రిపురం మండలం వైకాపా నాయకుడు శ్రీకాంత్ రెడ్డి కృషి అభినందనీయమని గ్రామ ప్రజలు, వైసిపి అభిమానులు పేర్కొన్నారు. వివరాలకు వెళితే ఆంజనేయ స్వామి ఆలయంలో వర్షాకాలంలో ఆలయ గర్భగుడి గోపురం పై నుండి ఆలయంలోకి వర్షపు నీరు చేరడం వలన ఆలయ ప్రాంగణంలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాలను అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మరియు మాజీ మార్కెట్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్వయంగా ఆలయం వద్దకు వచ్చి ముందుగా పూజలు నిర్వహించి, ఆలయ ఇబ్బందుల విషయాలపై పరిశీలించారు. అనంతరం వారు వెంటనే స్పందించి వర్షపు నీరు వస్తే స్వామివారి ఆలయం లో నీరు రాకుండా స్వామివారి గోపురం పైన గర్భగుడికి సంబం ధించిన మరమ్మతులు సొంత ఖర్చులతో పూర్తిగా చేపి స్తానని, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు ఇటువంటి సేవ కలగడం భగవంతుడు కల్పిం చడం నాకు ఒక వరముల అనిపిస్తోందని భావిస్తూ రానున్న రోజుల్లో ఆలయ రూపురేఖలు మారుస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, ఇతర వైసీపీ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

## - శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాలువ
## లక్ష్యాలను సాధించుకునే శక్తి మీలోనే ఉంది



**రాయదుర్గం- సూర్య వాస్తవం, డిసెంబర్ 22:** అత్యున్నత శిఖరాలను అధిరోహించగల శక్తి మీలోనూ ఉందని విద్యార్థులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఉద్బోధించారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా రాయదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన "జాతీయ గణిత దినోత్సవం" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... శారీరక శ్రమ కంటే మేధస్సుకు చాలా విలువ ఉందని పేర్కొన్నారు. ప్రపంచం ఖగోళ శాస్త్రాన్ని తెలుసుకోక ముందే ఆర్యభట్టు చూడగలిగారన్నారు. చిన్న చిన్న పనులు చేస్తూ జీవనం సాగించిన పలువురు వారికున్న తెలివితేటలను అందులోనే కేంద్రీకరించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడ్డవారు ఉన్నారు. కేవలం ఐదు, పది సంవత్సరాలలోనే వేలకోట్ల ధనాన్ని ఆర్జించిన వ్యక్తులు మన ముందు ఉన్నారున్నారు. అలాంటి వారి జీవన విధానాన్ని, గమనాన్ని, పడ్డ కష్టాన్ని అధ్యయనం చేయడం వల్ల అనేక విషయాలు తెలుసు కోవచ్చన్నారు. నేడు ఇంటర్నెట్ సేవలు అనేకచోట్ల అందుబాటులోకి వచ్చాయన్నారు. వీటి ద్వారా వారి గురించి తెలుసుకోవడానికి, అధ్యయనం చేయడానికి వీలవుతుందన్నారు. వారు అంత గొప్పగా ఎలా ఎదగగలిగారన్నది వారి జీవిత చరిత్రను చదవగలిగితే స్ఫూర్తి పొందటానికి వీలవుతుందన్నారు. మన వేదాల్లో సాధారణ భాష లేకపోవడం వల్ల అందులోని చాలా విషయాలను అవగాహన చేసుకోలేకపోతున్నామన్నారు. కానీ వారు సాధించిన విజయాలన్నీ అక్షరబద్ధమై ఉన్నాయన్నారు. ఎందులో రాణించగలమో ప్రతి ఒక్కరూ నిర్ధారించుకొని ఆ విషయంపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవచ్చనీ విశదీకరించారు. అందులోనే మరింత లోతైన అధ్యయనం చేయడం వల్ల మరిన్ని అద్భుతాలు సాధించవచ్చని కాలవ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**వేంపల్లిలో..** తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, వేంపల్లిలో



జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ గణిత మేధావి శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. తన మేధాసంపత్తి ద్వారా ప్రపంచమే గర్వించదగ్గ ఎన్నో సిద్ధాంతాలను, సూత్రాలను సమాజానికి అందించి లండన్ లోని కేం బ్రిడ్జి విశ్వవిద్యాలయంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న రామానుజన్ గారు మన దేశంలో జన్మించడం గర్వకారణమని, ఆయన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

**జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో**



తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, వేంపల్లి నందు జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగాంజనేయులు మాట్లాడుతూ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ గారి జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. తన మేధాసంపత్తి ద్వారా ప్రపంచమే గర్వించదగ్గ ఎన్నో సిద్ధాంతాలను, సూత్రాలను సమాజానికి అందించి లండన్ లోని కేం బ్రిడ్జి విశ్వవిద్యాలయంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న రామానుజన్ మన దేశంలో జన్మించడం గర్వకారణమని, ఆయన



చూపిన బాట ప్రతి విద్యార్థి నడవాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా గణిత శాస్త్ర ఉపాధ్యాయులు మాట్లాడుతూ. తన 33 సంవత్సరాల జీవిత పయనంలో గణితములో ఎన్నో అద్భుతాలు సృష్టించి తన ప్రతిభను చాటుకున్న గొప్ప వ్యక్తి రామానుజన్ అని, గణితం ఎంత సులభంగా నేర్చుకోవచ్చు సమాజానికి తెలియచెప్పిన గొప్ప వ్యక్తి రామానుజరిగారని పేర్కొన్నారు. కావున విద్యార్థులందరూ గొప్ప వారిగా కీర్తించబడిన వారి జీవిత చరిత్రలు చదివి, వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ చెరుకూరు శ్రీనివాసులు ఉపాధ్యాయులు మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు






**నారాయణ విద్యాసంస్థల్లో ....**

భారత మ్యాథమెటిషియన్ రామానుజం పుట్టినరోజు సందర్భంగా జాతీయ మ్యాథమెటిక్స్ డే ను నారాయణ స్కూల్లో సోమవారం ఘనంగా నిర్వహించినట్లు నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టే నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కొట్టే నారాయణ రెడ్డి మాట్లాడుతూ గణిత శాస్త్రం పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవడం వలన వారిలో సృజనాత్మకత పెరిగి భవిష్యత్తులో మంచి విజయాలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్ర ఉపకరణాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




**పులివెందులలో...**

పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం








ఘనంగా జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గొప్పదనాన్ని అతను ప్రతిపాదించిన సంఖ్యా సిద్ధాంతం గురించి వివరించడం జరిగింది. వైస్ ప్రిన్సిపల్ డా.సి. బాల నారాయణ మాట్లాడుతూ రామానుజన్ ప్రతిపాదించిన ముఖ్యమైన అంశాలను ప్రధాన సంఖ్యలు, డివిజబులిటీ రూల్స్, జి.సి.డిలను గురించి వివరించడం జరిగింది. ఎన్.శ్రీనివాసుల రెడ్డి శ్రీనివాస రామానుజన్ 1729 నెం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ దినోత్సవంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొనడం జరిగింది.

**గార్లదిన్నెలో...**

స్థానిక గార్లదిన్నె మోడల్ స్కూల్ నందు ప్రముఖ భారతీయ గణిత శాస్త్ర వేత్త బ్రునివాస రామానుజున్ జయంతిని పురష్కరించుకొని "జాతీయ గణిత దినోత్సవం" ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ చింతా నారాయణ, మాట్లాడుతూ రామానుజున్ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విధ్యార్థులందరూ గణితం పాట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు గణితాన్ని సులభంగా అర్థ చేసుకోవడానికి మెలకువలను సూచించారు. ఈ సందర్భాన్ని పురష్కరించుకొని విధ్యార్థులు తాము తయారు చేసిన వివిధ నమూనాలతో "గణిత ప్రదర్శన" ఉత్సాహంతో నిర్వహించారు. విద్యార్థులు అందరు పాల్గొన్నారు.

**గాండ్లపెంటలో...**

మండలంలోని స్థానిక ఆదర్శ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి




వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా రామానుజన్ పటానికి పూలమాలలు వేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజం 1887వ సంవత్సరం డిసెంబర్ 22న తమిళనాడులోని ఈ రోడ్డులో ఒక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఈయన ఒక అసాధారణ మేధావి. గణిత శాస్త్రంలో సంఖ్య సిద్ధాంతం, గణిత విశ్లేషణలో అనంత శ్రేణులలో గొప్ప కృషి చేశారు. తన అద్భుతమైన సిద్ధాంతాలను ఇంగ్లాండులోని క్రేమ్ బ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలోఉన్న ప్రొఫెసర్ హార్డిక్ కు ఉత్తరాల ద్వారా పంపి గుర్తింపు పొందారు. చిన్న వయసులోనే వేలాది గణిత సూత్రాలను రూపొందించి గణిత ప్రపంచంలోనే చిరస్థాయిగా నిలిచారన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు గణితానికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకునే విధంగా చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె మహేష్, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, రాజశేఖర్ రెడ్డి, రవీంద్రారెడ్డి, వెంకట రమణారెడ్డి, ప్రేమ్ కుమార్, మన్సూర్ అలీ, అబ్దుల్ అజీజ్, మహమ్మద్ అలీ, సంపత్ నాయక్, రెడ్డి రాణి, శివకామేశ్వరి, నాగ రత్నమ్మ, సుజాత, లీలావతి, కళ్యాణి, ఆ ఈషా, అశ్వని విద్యార్థులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )